మండలకేంద్రంలో కేక్ కట్‌చేస్తున్న ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, మండల అధ్యక్షులు రాజయ్య

కెప్టెన్‌ను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న జడ్పీవైస్ చైర్మన్ గోపాలరావు

కేక్‌లు కోసి.. స్వీట్లు పంచి

- ఘనంగా మాజీ మంత్రి కెప్టెన్ లక్ష్మీకాంతారావు జన్మదిన వేడుకలు

సైదాపూర్, నవంబర్17: మండలంలోని వెన్కేపల్లి, సైదాపూర్, అమ్మనగుర్తి, ఎక్లాస్‌పూర్ తదితర గ్రామాల్లో తెలంగాణ ఉద్యమ నాయకుడు, మాజీ మంత్రి కెప్టెన్ లక్ష్మీకాంతారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసీ, స్వీట్లను పంపిణీ చేశారు. ఉద్యమంలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం సింగాపురంలోని ఆయన నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా కెప్టెన్‌ను పలువురు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీవైస్ చైర్మన్ పేరాల గోపాలరావు, ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య, వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్లు కొత్త తిరుపతిరెడ్డి, బిల్ల వెంకటరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొండ గణేశ్, సర్పంచులు చంద శ్రీనివాస్, తాటిపల్లి యుగేంధర్‌రెడ్డి, అబ్బిడి పద్మారవీందర్‌రెడ్డి, కాయిత రాములు, ప్రముఖ న్యాయవాది ముద్దమల్ల సుధాకర్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చెల్మల రాజేశ్వర్‌రెడ్డి, నాయకుడు ముత్యాల గాంధీయాదవ్, ముదిరాజ్‌సంఘం నాయకులు పోలు ప్రవీణ్, పెసరు కుమారస్వామి, రాయిశెట్టి చంద్రయ్య, గౌడసంఘం నాయకులు అనగోని వీరన్నగౌడ్, పైడిపల్లి రవీందర్‌గౌడ్, నాయకులు బత్తుల లక్ష్మీనారాయణ, తాటిపల్లి జితేందర్‌రెడ్డి, మాదం స్వామి, పిల్లి కొమురయ్య, తదితరులు నాయకులు, ఉన్నారు.

చిగురుమామిడిలో..

చిగురుమామిడి, నవంబర్ 17: మాజీ మంత్రి కెప్టెన్ లక్ష్మీకాంతారావు పుట్టినరోజు సందర్భంగా ఆయన స్వగ్రామం సింగాపూర్‌లో మండలంలోని యూత్, సోషల్ మీడియా ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కెప్టెన్‌తో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు వేడుకల్లో యూత్ మండల అధ్యక్షుడు తాటికొండ సందీప్ రెడ్డి, సోషల్ మీడియా మండల కన్వీనర్ బోట్ల రవీందర్, దురిశెట్టి రమేశ్, పీచు నరేందర్ రెడ్డి, కొత్తూరి భరత్, పడాల ఆదిత్య తదితరులున్నారు.

సింగాపూర్‌లో కెప్టెన్‌తో కేక్ కట్ చేయిస్తున్న మండల యూత్ నాయకులు

నేడు ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం

చిగురుమామిడి, నవంబర్ 17: మండలంలోని ముదిమాణిక్యం, రామంచ, ముల్కనూరు, పీచుపల్లి గ్రామాల్లో శనివారం హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుస్తారని, అలాగే ప్రధాన కూడళ్ల వద్ద సభలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రచారానికి పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి పెద్ది రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో తరలిరావాలని అంజయ్య కోరారు.

సతీశ్‌కుమార్‌ను గెలిపించాలి

గొల్లగూడెంలో ప్రచారం చేస్తున్న జడ్పీవైస్ చైర్మన్ పేరాల గోపాలరావు

సైదాపూర్, నవంబర్17: హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీ వైస్‌చైర్మన్ పేరాల గోపాలరావు ఓటర్లను కోరారు. మండలంలోని గొల్లగూడెంగ్రామంలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గతంలో ఎన్నడూ లేనివిధంగా హుస్నాబాద్ నియోజకవర్గాన్ని సతీశ్‌కుమార్ ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని మాయ మాటలు చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, ప్రజామద్దతు బీఆర్ఎస్‌కే ఉంటుందన్నారు. ప్రతి కార్యకర్త ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ప్రజా సంక్షేమ పాలన బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలన్నారు. ప్రజా సంక్షేమ పాలన కొనసాగించిన కేసీఆర్ మరోసారి సీఎం అవుతారన్నారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది ముద్దమల్ల సుధాకర్, నాయకులు ముత్యాల గాంధీయాదవ్, బత్తుల లక్ష్మీనారాయణ, నాయకులు ఉన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్

సైదాపూర్,నవంబర్17: మండలకేంద్రంలోని సైదాపూర్ ఉప సర్పంచ్ బోళ్ల లక్ష్మీ హరీశ్, కాంగ్రెస్ నాయకుడు గూళ్ల అశోక్ బీఆర్ఎస్‌లో చేరారు. సింగాపురం గ్రామంలో ఎమ్మెల్యే నివాసంలో పార్టీలో చేరగా, వారికి ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీవైస్ చైర్మన్ పేరాల గోపాలరావు, ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య, ప్రముఖ న్యాయవాది ముద్దమల్ల సుధాకర్, నాయకులు రాయిశెట్టి చంద్రయ్య, పోలు ప్రవీణ్‌కుమార్, పెసరు కుమారస్వామి, రేగుల అశోక్, అనగోని వీరన్నగౌడ్, పైడిపల్లి రవీందర్, పరుకాల నారాయణ, నరేశ్ ఉన్నారు.

కుల సంఘాలకు సీఎం కేసీఆర్ పెద్దపీట

మంత్రి హరీశ్‌రావుకు ఏకగ్రీవ తీర్మానపత్రాన్ని అందజేస్తున్న వీరముష్టి కులసంఘం సభ్యులు

గజ్వేల్, నవంబర్ 17 : తెలంగాణ ప్రభుత్వ హయాంలోనే కులసంఘాలకు సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారని ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం గజ్వేల్‌లో నిర్వహించిన వీరభద్రీయ (వీరముష్టి)కుల సంఘం ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. కేసీఆర్‌కు మద్దతు తెలుపడం సంతోషంగా ఉందన్నారు. గత ఎన్నికల్లో కేసీఆర్‌కు ఎన్నికల ఖర్చులు ఇచ్చిన మాదిరిగానే ఈ సారి ఎన్నికల ఖర్చు ఇవ్వడంపై వారిని అభినందించారు. వీరముష్టి కుల సంఘం తరపు కేసీఆర్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాన్ని మంత్రికి అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, కౌన్సిలర్లు, చందనారవీందర్, శ్రీనివాస్, కుల సంఘం అధ్యక్షుడు ఎల్లం, ప్రశాంత్, వీరేశం పాల్గొన్నారు.

గ్రామాల్లో బీఆర్ఎస్ విస్తృత ప్రచారం

సైదాపూర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

సైదాపూర్, నవంబర్17: మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్‌కు మద్దతుగా పార్టీ నాయకులు, శ్రేయోభిలాషులు శుక్రవారం విస్తృతంగా ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, పార్టీ మ్యానిఫెస్టో అంశాలను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటేసి హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ పేరాల గోపాలరావు, ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య, వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్లు కొత్త తిరుపతిరెడ్డి, బిల్ల వెంకటరెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చెల్మల్ల రాజేశ్వర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొండ గణేశ్, సర్పంచులు చంద శ్రీనివాస్, తాటిపల్లి యుగేంధర్‌రెడ్డి, కొత్త రాజిరెడ్డి, బత్తుల కొమురయ్య, కాయిత రాములు, గౌడసంఘం జిల్లా నాయకులు అనగోని వీరన్నగౌడ్, నాయకులు ముత్యాల వీరారెడ్డి, రాయిశెట్టి చంద్రయ్య, పోలు ప్రవీణ్, కూతురు విద్వాన్‌రెడ్డి, పైడిపల్లి రవీందర్, సతీశ్‌కుమార్, శ్రేయోభిలాషులు విజయలక్ష్మి, డాక్టర్ రాజేశ్వర్‌రావు, డాక్టర్ కొమురయ్య, డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ రవీంద్రబాబు, నాయకులు పాల్గొన్నారు.

వొడితల సతీశ్‌కుమార్‌కు మద్దతుగా ఇంటింటా ప్రచారం

చిగురుమామిడి, నవంబర్ 17: హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్‌కు మద్దతుగా పార్టీ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. చిగురుమామిడిలో గ్రామాధ్యక్షుడు ఆకవరం శివప్రసాద్, రేకొండలో బిల్ల వెంకట్ రెడ్డి, బొమ్మనపల్లిలో కత్తుల రమేశ్, ఉల్లంపల్లిలో రావుల వెంకటయ్య, నవాబ్‌పేట్‌లో పిల్లి వేణు, గాగిరెడ్డిపల్లిలో కల్వల సంపత్ రెడ్డి, రామంచలో గిట్ల తిరుపతిరెడ్డి, ముదిమాణిక్యంలో బోయిని రమేశ్, ముల్కనూరులో బుర్ర తిరుపతి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, మండల, గ్రామ నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆకవరం భవాని, సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్, ఎంపీటీసీ కొత్తూరు సంధ్య, ఆర్‌బీఎస్ మండల కోఆర్డినేటర్ పెనుకుల తిరుపతి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు సర్వర్ పాషా, నాయకులు ముక్కెర పద్మ, గొల్లపల్లి అరుణ, తిరుమల, ఆర్‌బీఎస్ గ్రామ కోఆర్డినేటర్ పన్యాల భూపతిరెడ్డి, పన్యాల రవీందర్ రెడ్డి, అల్లెపు సంపత్, మోర రాజేశం, గడ్డం అనిల్, కల్వల సతీశ్, మోర కొమురయ్య, పిట్టల కిష్టయ్య, సంఘం శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

చిగురుమామిడిలో ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న నాయకులు

సతీశ్‌కుమార్ హయాంలో అభివృద్ధి

- వొడితెల ఇంద్రనీల్ కుమార్ • కోహెడలో ఇంటింటి ఎన్నికల ప్రచారం

కోహెడ/హుస్నాబాద్ రూరల్, నవంబర్ 17 : హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్ తనయుడు వొడితెల ఇంద్రనీల్ కుమార్ శుక్రవారం మండల కేంద్రంలో మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. మండ కేంద్రంతో పాటు బస్వాపూర్ శనిగరం తంగళ్లపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సతీశ్‌కుమార్ అభివృద్ధికి చిరునామా అన్నారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మూడోసారి ఆశీర్వదించి, ఎన్నికల్లో గెలిపించాలని హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎడబోయిన రజనీతిరుపతిరెడ్డి అన్నారు. శుక్రవారం వారు హుస్నాబాద్ మండలంలోని పందిల్ల, మీర్జాపూర్ గ్రామాల్లో గడపగడపకూ ప్రచారం నిర్వహించారు.